ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

బుధవారం 4 సెప్టెంబరు 2024



విద్యార్థులూ పాఠశాలకు రండి.. 7లో..

పెళ్లైన 15 రోజులకే.. రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి 7లో..



పోషక లోపాలు అధిగమించేనా?

- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం
- నెల రోజుల పాటు పోషణ మాసం
- ఒక్కో వారం ఒక్కో అంశంపై అవగాహన

జగిత్యాల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందుకు వెళ్తోంది. ఇందుకోసం యేటా పోషణ్ చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగిస్తోంది. గర్భిణులు, బా లింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై అధికా రులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తారు. వివిధ శాఖల సమ న్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమం తాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదుతో పాటు పరీక్షలు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అధికారులు పేర్కొంటున్నారు.

● ప్రతీయేటా సెప్టెంబరులో...

మాతా శిశు కేంద్రాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. సం పూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఇందుకు అంగన్‌వాడీ కేంద్రా లను బలోపేతం చేస్తున్నది. ప్రభుత్వం యేటా సెప్టెంబర్ మాసంలో పోషన్ అభియాన్ మాసోత్సవాలను నిర్వహిస్తోంది, అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ఎదుగుద ల, మాతా శిశు సంరక్షణతో పాటు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు పోషణ మాసోత్స వాలు నిర్వహించనున్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రభుత్వ యంత్రాం గం ఈ కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు ప్రణాళికలు రూపకల్పన చేశారు. ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యవం తం చేయడమే దీని ముఖ్య ఉద్దేశం. పోషణ మాసోత్సవాలు విజయవం తం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యాచ రణ రూపొందించింది.

● జిల్లాలో 1,065 అంగన్ వాడీ కేంద్రాలు..

జిల్లా వ్యాప్తంగా జగిత్యాల, ధర్మపురి, మెట్‌పల్లి, మల్యాలలలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ఈ ప్రాజెక్టుల పరిధిలో 1,065 అంగన్ వాడీ కేంద్రాలుండగా ఇందులో 1,037 మెయిన్ కేంద్రాలు, 28 మినీ అంగన్ వాడీ కేంద్రాలు గతంలో ఏర్పాటు చేశారు. ఇటీవల మినీ అంగన్ వాడీ కేంద్రాలను సైతం మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ ఇందుకు అనుగుణంగా పోస్టులు భర్తీ చేయలేదు. వీటిల్లో సుమారు 14,086 మంది గర్భిణులు, బాలింతలు, 34,897 మంది 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సులోపు చిన్నారులు, 15,907 మంది 3 ఏళ్ల నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారుల సంక్షేమానికి అవస రమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

● పోషకాహారం లోపం ఉన్న చిన్నారుల గుర్తింపు..

ఇంటింటి సందర్శన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పోషకాహారం లోపం ఉన్న చిన్నారులను గుర్తిస్తారు. చిన్నారుల తల్లిదండ్రులను, సంరక్షకులను కేంద్రాలకు ఆహ్వానిస్తారు. వారితో పోషకాహారం లోపంపై చర్చలు నిర్వ హించడం, ఇంట్లోనే పోషణ స్థాయి మెరుగు పర్చేందుకు కౌన్సిలింగ్‌లు ని ర్వహించడం వంటివి చేస్తారు. ఏఎన్ఎల సలహాల మేరకు పోషణ లోపం ఉన్న చిన్నారులను దవాఖానాలో చేర్పించడం వంటివి చేస్తారు.

● తల్లిపేరుతో మొక్క..

పోషణ మాసోత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు 'ఏక్ పెడ్ మా కే నామ్' (తల్లి పేరుతో మొక్క నాటడం) కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. నీటి సంరక్షణ, క్రీడా దినోత్సవం, ప్రత్యేక అన్న ప్రాసన కార్యక్ర మాలు, సైకిల్ ర్యాలీ, గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్స్, స్థిరమైన ఆహార వ్యవస్థలపై క్విజ్, వ్యాస రచన, చిత్రలేఖనం, యోగ శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

● పోషకలేమితో వచ్చే వ్యాధులు..

పోషక లేమి కారణంగా పలు వ్యాధులు వచ్చే అవకాశాలు పొంచి ఉ న్నాయి. ఇందులో ప్రధానంగా అలసట, బరువు తక్కువ కావడం, రక్తహీ నత, కండరాల తిమ్మిరి, జుట్టు రాలడం, పాలిపోయిన చర్మం, నోటి పూత లు, వేళ్లలో తిమ్మిరి రావడం, మానసిక అనారోగ్యం, సున్నితమైన ఎముక లు, రేచీకటి, దృష్టిలోపం, మూర్ఛ, థైరాయిడ్ వంటి గ్రంథుల పనితీరు మందగించడం, మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు న్నట్లు నిపుణులు అంటున్నారు.

● మొదటి వారం...

ప్రత్యేక పెరుగుదల పర్యవేక్షణ డ్రైవ్ నిర్వహిస్తారు. చిన్నారుల బరువు, జబ్బ చుట్టూ కొలత తీసుకోవడం, కొలతల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయడం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ చేయడం, ఎన్‌హెచ్‌టీఎన్‌లో, న మోదు చేయడం, పోషణ ట్రాకర్‌లో నమోదు చేయడం చేస్తారు. చిన్నారు లకు టీకాలు, గర్భిణులకు ఆసుపత్రిలో చెకప్ చేయడం, పోషకాహారం ప ద్ధతులపై అవగాహన కల్పిస్తారు. అనుబంధ పోషకాహార కార్యక్రమం, టేక్ హోం, రేషన్ (టీహెచ్ ఆర్), ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు సరఫరా చేస్తారు, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

● రెండో వారం...

చిన్నారుల బరువులు చూడడం, పోషకాహారానికి పెరటి తోటల పెంప కం ప్రారంభం, విటమిన్-సి అధికంగా ఉండే పండ్ల మొక్కల పెంపకం వంటివి చేయాలి. అంగన్‌వాడీ పరిధిలో ఐదేళ్లలోపు పిల్లలందరి పెరుగు దల పర్యవేక్షణ చేయడంపై దృష్టి సారిస్తారు. గర్భిణులను నమోదు చేయ డం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. కిశోర బాలికలకు రక్త పరీక్షలు చేయించడం, ఆరోగ్య, పోషకాహార ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

● మూడో వారం...

చిన్నారులకు టీకాలు, గర్భిణుల బరువులు చూడడం, పరీక్షలు చేయిం చడం, పోషకాహారం, తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, గర్భి ణుల నమోదు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ర్యాలీలు, అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్ర మాల్లో పాల్గొనేలా చూడడం వంటివి చేస్తారు. పచ్చదనం, పరిశుభ్రత వం టి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

● నాలుగో వారం...

పోషకాహారం తీసుకునేందుకు శుభ్రత పాటించడం, ఇతర విద్యార్థు ల ను ప్రోత్సహించడం వంటివి చేస్తారు. ఉదయం ప్రార్థనల్లో పోషకాహా రం పై రోజువారి సందేశాలు ఇవ్వడం, వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించడం వంటివి చేస్తారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవడంపై అవ గాహన ప్రదర్శనలు చేయాల్సి ఉంటుంది.

● తీసుకోవాల్సినవి ఇలా..

జాతీయ పోషక సంస్థ సూచించిన ఆహార పరిమాణం ప్రకారం రోజుకు తీసుకోవాల్సిన వివిధ ఆహార పదార్థాలను గుర్తించారు. ఇందులో కూర గాయలు, ఆకు కూరలు 400 గ్రాములు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు 250 గ్రాములు, కొవ్వులు, నూనెలు 27 గ్రాములు, గింజలు లేదా నూనె గింజలు 35 గ్రాములు, పప్పులు, గుడ్లు, మాంసాహారం 85 గ్రాములు, పండ్లు 100 గ్రాములు, పాలు లేదా పెరుగు 300 మిల్లీ గ్రాములు తీసు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం..

- బోనగిరి నరేశ్, జిల్లా సంక్షేమ అధికారి



సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నా ము. షెడ్యూల్ ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యక్రమాల నిర్వహణ చే పట్టేందుకు కార్యాచరణ రూపొందించాము. అన్ని శాఖల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పోషకాహార విలువలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నాము. అంగన్ వాడీ అధికారులు, సిబ్బందికి పోషణ మాసోత్సవాలు నిర్వహించేం దుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చాము. ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టడం జరుగుతోంది.

చెరువులను పరిశీలించిన ఎమ్మెల్సీ



రాయికల్ పెద్ద చెరువును పరిశీలిస్తున్న జీవన్ రెడ్డి

రాయికల్, సెప్టెంబరు 3: వరద ఉద్రిక్తతతో తూములు, మత్తడుల చెడిపో గా భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంగళవారం అధికారులకు సూచించారు. రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు మత్తడి, కట్ట ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మం డలంలోని బోర్నపెల్లి వంతెన వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం మండలంలోని అల్లీపూర్ గ్రామంలో గంగాధర్ సతీమణి అనారోగ్యంతో మర ణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు రాజరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌ డ్, పట్టణ అధ్యక్షుడు రమేష్, మూటపెల్లి మాజీ సర్పంచులు మండ రమేష్, గంగారెడ్డి, వెంకటేష్, ప్రేమ్, మహ్మద్ ముజాహిద్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులపై రాళ్లదాడి హేయమైన చర్య

జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 3: ఖమ్మం వరదప్రాంతాల్లో పర్యటించిన బీ ఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుతో పాటు ఇతర మాజీ మంత్రులపై రాళ్లదాడికి పాల్పడడం హేయమైన చర్య అని జడ్పీ మాజీ చైర్‌పె ర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, శ్రేణులపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వా ధినేతగా ఉండి వర్షాల సమయంలో కనీసం బయటకు రాకుండా, రాష్ట్రంలోని అధికారులతో సమీక్ష చేయకుండా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రజల సంక్షేమం పట్టిం చుకోకపోవడం విచారకరం అన్నారు. వరదలు తగ్గి రెండు రోజులు గడిచిన బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. దాడుల సంస్కృతిని కాంగ్రెస్ విరమించుకోవాలని వసంత హితవు పలికారు.

మహిళా సాధికారతపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బృందం సభ్యులు

రాయికల్, ఆగస్టు 3: రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో విద్యార్థులకు జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, స్వప్నలు మహి ళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా లింగ సమాన త్వం, లింగ వివక్షత, మగ పిల్లలకు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత, పీవోసీఎస్‌వో చట్టాలు, బేటీ బచావో బేటీ పడావో గురించి వివరించారు. ప్రతి బాలికను చదివించాలని, విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యమని పేర్కొ న్నారు. అనంతరం 181, 1098, 1930 హెల్ప్‌లైన్‌ల గురించి తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది

ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్



రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, సెప్టెంబరు 3: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల, దొనూర్, కమలాపూర్ గ్రామాల్లో ధర్మపురి పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ 60 లక్షలు నిధులతో నిర్మించిన నూతన ఎరువుల గోదాంలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో నేరెళ్లలో రూ 34 లక్షలు, దొనూర్‌లో రూ 15 లక్షలు, కమలాపూర్‌లో రూ 11 లక్షలు ఖర్చు చేసి నిర్మించినట్లు పేర్కొన్నారు. రైతులకు మే లు చేసే ఎరువుల గోదాంలను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రైతుల కు ఇబ్బందులు కలుగనీయకుండా ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. రైతులకు ఇచ్చిన రూ 2 లక్షలు రుణ మాఫీ చేశామని తెలిపారు. రోళ్లవాగు ప్రాజెక్టును పూర్తి చేయలేదని, గత ప్రభుత్వ ని ర్లక్ష్యం వల్లే కొన్ని ఇబ్బందులు తలెత్తినట్లు ఆయన తెలిపారు. కలెక్టర్‌తో మాట్లాడి పూర్తి చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, డీసీ వో మనోజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో నరేష్‌కుమార్, ధర్మపురి పీఏసీఎస్ వైస్‌చై ర్మన్ పేర్ల రాజేశం, సీఈవో అయ్యోరు రాజేష్, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రె స్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, జైనా పీఏసీఎస్ చైర్మన్ సౌళ్ల నరేష్, సభ్యులు, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమియొద్దీన్



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సమియొద్దిన్

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 3 : సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని, వర్షాల వల్ల వచ్చే వరద ఉధృతి ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమియొ ద్దీన్ అన్నారు. మంగళవారం స్థానిక ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్‌వైజర్లకు కీలకజ నత, కాలానుగుణ వ్యాధులపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ ఒకటేకాకుండా చికెన్ గున్యా, మలేరియా, టై పాయిడ్ వంటి వ్యాధులపై ప్రజలకు అవగా హ న కల్పించాలన్నారు. రాష్ట్రంలో మంకీ పాక్స్ వార్తలు వ స్తున్నందున ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్, ప్రో గ్రాం ఆఫీసర్లు జైపాల్‌రెడ్డి, ఏఎంవో స త్యనారాయణ, ఎన్‌ఎచ్‌ఎం డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్, హె ల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, శంకర్ పాల్గొన్నారు.

● ముత్యంపేటలో ఉప వైద్యాధికారి పర్యటన..

మల్యాల: మండలంలోని ము త్యంపేటలో ఒకరు డెంగ్యూ జ్వరం బారిన పడ్డారు. అ క్షయ అనే బాలికకు డెంగ్యూగా నిర్ధారణ కావడంతో వై ద్యం అందిస్తున్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది సమీప ఇళ్లలో జ్వర సర్వే చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ మంగళ వారం బాలిక వద్దకు వెళ్లి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ చేశారు. అవసరం అయిన మందులు అందుబా టులో ఉంచుకోవాలన్నారు. ఏఎన్ఎంలు శకుంతల, అ హల్య ఆశ వర్కర్లు ఉన్నారు.

గోండు గూడెంలో ఆదివాసీల పూజలు



మొక్కులు చెల్లించేందుకు వెళ్తున్న ఆదివాసీలు

బీర్‌పూర్, సెప్టెంబరు 3: మండలంలోని మంగేళ గ్రామంలో గల నూతన గ్రామ పంచాయతీ అయిన గోండు గూడెంలో మంగళవారం పొలాల అమావా స్య పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోండు గూడెంలో మూలవాసులు ప్రతి సంవత్సరం జరుపుకునే పండగా పొలాల అమావాస్య వేడుకల్లో భాగంగా ఆదివాసీలు (జాగేయ్ మాతరి) పండుగ ఒకటి ప్ర త్యేకం గా జరుపుకుంటారు. ఆదివాసీలు ఒక రోజు ముందుగానే అందరి గృహాలలో నై వేద్యంతో పాటు వేల్పుల కట్టే దేవుని గదిలో ఉంచుతారు. మరుసటి రోజు ఉ దయం నైవేద్యంతో పాటు కట్టే తీసుకొని ఊరి బయట ఉన్న ఒక చెట్టు వద్ద కు వెళ్లి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అడవి ప్రాంతంలోని పలు రకాలైన మొక్కలను సేకరించి ఇంట్లో తెచ్చి పెట్టుకుంటా రు. ఈ పండగా పూట సేకరించిన వన మూలికలను ఆయుర్వేదంగా వాడు కోవడం ఆనవాయితీగా నమ్ముతూ ఆచరిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పెంద్రం జలపతి, ఆర్క భీమ్, పెంద్రం సీతారాం, ఎస్టీసెల్ మం డల అధ్య క్షులు పుర్కం రామచంద్రం, ఆదివాసీ నాయకులు చిక్రం శ్రీనివాస్, రాంబాబు, భీమ్, మానుకు, తిరుపతి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 3: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. పొలి టికల్ సైన్స్-1, కామర్స్-3, మ్యాథమెటిక్స్-1, కెమిస్ట్రీ-1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-1, బోటనీ-1, జువాలజీ-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయ న్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీల కు 50శాతం మార్కులు ఉండాలన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగిన అ భ్యర్థులకు టీచింగ్‌లో అనుభవం ఉన్నవారికి వెయిటేజీ ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో ఈ నెల 4 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కార్యాల యం లోనే బయోడేటా, ఒక సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ సమర్పించి సెప్టెం బర్ 11వ తేదీ ఉదయం 11గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని కోరారు. అర్హతలు కలిగి, టీ చింగ్ లో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ మహిళా కళాశాల కార్యాలయం 9505305818 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

రుణమాఫీ దేశ చరిత్రలోనే గొప్ప విషయం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

రాయికల్, సెప్టెంబరు 3: ప్రజల కష్ట, నష్టాలు సీఎం రేవంత్‌రెడ్డికి తెలుసునని, రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు అనేది దేశ చ రిత్రలోనే గొప్ప విషయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నా రు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథ కాలు ముందుకు వెళ్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. రాయికల్ పట్ట ణం లోని ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం రాయికల్ పట్టణం, మండ లా నికి చెందిన 182 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మం జూరైన రూ.37 లక్షల 12 వేల విలువ గల చెక్కులను అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 23 లక్షల మం ది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీని అమలు చేశామన్నారు. అ మృత్‌సర్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ పట్టణానికి రూ.15 కోట్ల నిధులు తాగునీటి కోసం మంజూరు చేశామన్నారు. అర్హులైన పేద లకు త్వరలోనే నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారం భం కానుందన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరిచా మన్నారు. ప్రజలు ఇంటి పరిసరాల్లో పరిశు భ్రతను పాటించాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, నాయకులు గన్నె రాజరెడ్డి, బత్తిని రాజేశం, మందుల శ్రీనివాస్, మెనుగు అంజయ్య, మందుల నరేష్, సత్యనారాయణరావు, భాస్కర్‌రావు, ఎంఏ ముఖీద్, రాజమౌళి, సామల్ల వేణు, బీర్‌సా, ముత్తన్న, మోహన్‌రావు, నందు నా యక్, పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల పట్టివేత

కథలాపూర్, సెప్టెంబరు 3: మండలంలోని సిరికొండ శివారులో మంగళవారం సాయంత్రం పోలీసులు పేకాట శిబిరంపై దాడులు చేసి 11 మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. గ్రామ శివారులో పేకాడుతున్నట్టు స మాచారం రావడంతో దాడులు నిర్వహించి వారి నుంచి రూ.74,220లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నవీన్ తెలిపారు.

బావిలో పడిన ఎలుగుబంటి

● నిచ్చెన ఏర్పాటు చేయడంతో

బయటికి వచ్చినట్లు గుర్తించిన అధికారులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 3: ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి శివారులోని పాడుబడిన వ్యవసాయ బావిలో ఎలుగుబంటి పడిందనే సమాచారంతో వెంకటాపూర్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మోహన్‌లాల్ ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం చర్యలు చేపట్టారు. గ్రామ శివారులోని బావిలో నుంచి ఎలుగుబంటి అరుపులు రావడంతో గమనించిన చుట్టు పక్కల రైతులు సోమవారం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న డీఆర్వో మోహన్‌లాల్, ఎఫ్‌బీవో అనూష పరిశీలించారు. ఎలుగుబంటిని కాపాడేందుకు స్థానికుల సహాయంతో చర్యలు చేపట్టారు. సుమారు 15 మీటర్ల లోతు ఉన్న పాడు బడిన వ్యవసాయ బావిలో నిచ్చెనలను ఏర్పాటు చేశారు. చీకటి పడడంతో వెనుదిరిగారు. మంగళవారం చేరుకొని పరిశీలించారు. బావిలో నుంచి శబ్దం వినిపించ లేదని, నిచ్చెనకు ఎలుగుబంటి వెంట్రుకలు కనిపించాయని, బావిలోంచి ఎలుగుబంటి నిచ్చెన ద్వారా బయటకు వెళ్లిన ఆనవాళ్లను గుర్తించామని డీఆర్వో మోహన్‌లాల్ పేర్కొన్నారు.


అటవీశాఖ అధికారులు బావిలో ఏర్పాటు చేసిన నిచ్చెన

బైక్ అదుపుతప్పి ఒకరి మృతి

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 3 : జగిత్యాల మండలం పెర్కపల్లి లోలెవల్ వంతెన వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సారంగాపూర్ మండలం రేచపల్లికి చెందిన తునికి జగన్(46) అనే వ్యక్తి మృతి చెందాడు. రేచపల్లి గ్రామానికి చెందిన జగన్ రాత్రి తన పని నిమిత్తం హన్మాజీపేట వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి జగిత్యాలకు వస్తున్న క్రమంలో హన్మాజీపేట లోలెవల్ వంతెన వద్ద బైక్ అదుపుతప్పి కింద పడడంతో మృతిచెందినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

దంపతులకు గాయాలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 3: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామ శివారులో మంగళవారం కుక్కను తప్పించబోయి ద్విచక్రవాహనం అదుపు తప్పి భార్యాభర్తలకు గాయాలయ్యాయి. వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన తిరుపతి తన భార్యతో కలిసి బైక్‌పై ఎల్లారెడ్డిపేట నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఒక్కసారిగా కుక్క అడ్డు రావడంతో తప్పించబోయి ప్రమాదానికి గురయ్యారు. =కాంగ్రెస్ నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, రాంరెడ్డి గమనించి మండల కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

డివైడర్‌ను ఢీకొని ట్రాలీ ఆటో బోల్తా

● ఒకరికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 3: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ గ్రామ శివారులోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఉన్న డివైడర్‌ను ఢీకొని ట్రాలీ ఆటో మంగళవారం బోల్తా పడింది. ఈ సంఘటనలో సిరిసిల్ల పట్టణానికి చెందిన మధుకు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ స్వల్పగాయాలతో బయట పడ్డాడు. క్షతగాత్రులను 108 వాహనంలో సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కామారెడ్డి నుంచి సిరిసిల్ల వైపునకు వెళుతున్న ట్రాలీ ఆటో మండలంలోని రాచర్లబొప్పాపూర్ గ్రామ శివారులో డివైడర్‌ను అతి వేగంగా ఢీకొట్టి ప్రధాన రహదారిపై తలకిందులైంది. ఆ సమయంలో రోడ్డు వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. కాగా ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు..

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	2,20,473	1,95,853	80.5	70.425
ఎల్లంపల్లి	4,72,354	4,72,064	20.175	14.248
మిడ్ మానేరు	17,680	6,400	27.54	21.52
ఎల్ఎండీ	2,708	277	24.034	16.26
ఎగువమానేరు	27,500	------	2.00	2.00

ఇద్దరు బ్యాటరీల దొంగల అరెస్టు

పెగడపల్లి, సెప్టెంబరు 3: పెగడపల్లి మండలంలో ఇద్దరు బ్యాటరీల దొంగలను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. నెల రోజులుగా మండలంలోని నందగిరి, అయిత్‌పల్లి గ్రామాలలో బయట నిలిపిన డీసీఎం వ్యానుల నుంచి బ్యాటరీలు దొంగిలిస్తున్నారనే ఫిర్యాదులు న్నాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి బ్యాటరీలు దొంగిలించిన మాదవేని ప్రశాంత్, ఉబిది అంజయ్య లంబాడిపల్లిలను అరెస్టు చేసి, అయిత్‌పల్లి శివారులో దాచి ఉంచిన బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

రెండు షాపుల్లో దొంగతనం

రామడుగు, సెప్టెంబర్ 3: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో పక్కపక్కనే ఉన్న రెండు దుకాణాల్లో మంగళవారం చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర మెకానిక్ సెంటర్, వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్ షాప్ యాజమానులు రోజులాగే సోమవారం రాత్రి షాపు తాళం వేసి వెళ్లిపోయారు. మంగళవారం ఉదయం వచ్చి చూసేసరికి అశోక్ అనే వ్యక్తి షాపు కౌంటర్‌లో నుంచి రూ.15 వేల నగదు, శంకరయ్య అనే వ్యక్తి షాపులో నుంచి రూ.2 వేల నగదు చోరీ అయింది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

పెద్దాపూర్ గురుకులం... నెల రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి తీసిన పాఠశాల. విద్యార్థుల వరుస మరణాలు, కొందరు విద్యార్థుల అస్వస్థత అటు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యాన్ని, అధికారులను ఆందోళనకు గురిచేసింది. పాఠశాల చుట్టూ అపరిశుభ్రత, విద్యార్థులకు కనీస వసతుల లేమి, పాత భవనాల్లోనే పాఠాల కొనసాగింపు ఇలా రకరకాల సమస్యలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. 15 రోజుల్లో ఇద్దరు విద్యార్థుల మృతి, మరో నలుగురు విద్యార్థులు అస్వస్థతతో ఆస్పత్రిలో చేరడంతో తల్లిదండ్రులు భయాందోళనలకు గురయ్యారు.
తమ పిల్లలకు ఏం జరుగుతుందో అని ఒక్కొక్కరుగా వారి వారి పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. పాఠశాలలో వరుస మరణాలతో ప్రభుత్వం తక్షణ చర్యలకు పూనుకుంది.
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాఠశాలను తనిఖీ చేసి అధికారులకు మౌలిక వసతుల కల్పనకు ఆదేశాలు జారీ చేశారు. ఆ సంఘటన తరువాత నెల రోజుల పాటు మూతపడ్డ పాఠశాల అన్ని రకాల వసతులు కల్పించి మళ్లీ పునఃప్రారంభానికి ఏర్పాట్లు చేశారు.
దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి ఒక్కొక్కరినీ పిలుస్తున్నారు.

విద్యార్థులూ పాఠశాలకు రండి

● నేటి నుంచి పెద్దాపూర్ గురుకులం పునః ప్రారంభం ● వసతులు కల్పించిన అధికారులు ● ఫోన్లు చేసి పిలుస్తున్న ఉపాధ్యాయులు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు 3: ఇన్ని రోజులూ సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడిన మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో సౌకర్యాలు కల్పించడంతో బుధవారం నుంచి పునఃప్రారంభం కానుంది. ఇటీవల పాఠశాలలో పలు ఘటనలు జరగడంతో అధికారులు విద్యార్థులకు సెలవులు ప్రకటించారు. గురుకులం పాఠశాల, కళాశాలలో మొత్తం 540 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలోని విద్యార్థుల మరణాలు, అస్వస్థతకు గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. గురుకుల పాఠశాలలో వరుసగా జరిగిన సంఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. పాఠశాలకు రావడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడ్డారు. ఇటీవల పాఠశాలలో వరుస విద్యార్థుల మరణాలతో బెంబేలెత్తిన అధికారులు పాఠశాలలో వసతులు కల్పించారు. వరుస ఘటనలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాఠశాలను సందర్శించారు. గురుకులంలోని గదులు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని నిధులు మంజూరు చేశారు. దీంతో పాఠశాలకు సుమారు ఇరవై రోజుల పాటు సెలవులు ప్రకటించారు.

ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు

గురుకుల పాఠశాలలో వరుసగా జరిగిన సంఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, పనులు చేపట్టాలని ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు వసతులు కల్పించారు. గతంలో పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న రేకుల షెడ్లు, చిన్నపాటి బావులు, పిచ్చి మొక్కలు తొలగించారు. పారిశుధ్య పనులు చేపట్టారు. చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు శానిటేషన్ చేశారు. నూతన భవనంలో కరెంట్, ప్లంబింగ్, కిటికీలు, కావాల్సిన మరమ్మతులను చేయించారు. విద్యార్థులు పడుకోవడానికి బెడ్‌లు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసుతులు కల్పించారు.

పాఠశాలకు రావాలని ఉపాధ్యాయుల ఫోన్లు

గురుకులంలో చదువుకునే విద్యార్థులు తిరిగి పాఠశాలకు రావాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు రెండు రోజుల నుంచి ఫోన్లు చేస్తున్నారు. గురుకులంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని, విద్యార్థుల భవిష్యత్ కోసం తమ పిల్లలను గురుకులం తిరిగి పంపించాలని తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఫోన్ల ద్వారా సమాచారం అందిస్తున్నారు. ఇప్పటికే విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు పంపించాలని కోరుతున్నారు.


పెద్దాపూర్ గురుకుల పాఠశాల

అధికారుల సూచనల మేరకు ప్రారంభం
- మాధవీలత, ప్రిన్సిపాల్

చదువులో విద్యార్థులు నష్టపోకుండా ఉన్నత అధికారుల సూచనల మేరకు పదవ తరగతి, ఇంటర్ మీడియట్ కళాశాల విద్యార్థులకు కోసం తరగతులు ప్రారంభిస్తున్నాం. మరో వారంలోగా పూర్తి స్థాయిలో అన్ని తరగుతులు ప్రారంభిస్తాం. పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన వసతులను ఏర్పాటు చేశాం. విద్యార్థులను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరుతున్నాం.

ఘనంగా వ్యవసాయ యూనివర్సిటీ ఫౌండేషన్‌డే

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 3: ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆవిర్భావం జరిగి పదేళ్ల గడుస్తున్న సందర్భంగా జగిత్యాల వ్యవసాయ పరిశోధన స్థానం పొలాసలో యూనివర్సిటీ ఫౌండేషన్‌డే దశాబ్ది సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి ఏడీఆర్ డాక్టర్ శ్రీలత హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పొలాస పరిశోధన స్థానం నుంచి విడుదల అయిన వరి, నువ్వుల వంగడాలు, సాంకేతిక పరిజ్ఞానం అత్యంత ప్రాచుర్యం పొందాయన్నారు. అదే విధంగా విద్యార్థులు బాగా చదివి మంచి ర్యాంకులు సాధించాలన్నారు. ఈ యేడాది అగ్రికల్చర్ పాలిటెక్నిక్ జగిత్యాలకు ఉత్తమ అవార్డు రావడం సంతోషకరం అన్నారు. అలాగే పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా.బలరాం నాయక్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బెస్ట్ టీచర్, సైంటిస్టు అవార్డు, నాన్‌టీచింగ్ స్టాఫ్‌లో పోసవ్వకు ఉత్తమ ఆఫీస్ సబార్డినేట్‌గా అవార్డులు రావడం అభినందనీయం అన్నారు. అన్ని రకాల అధికారులు, సిబ్బంది, కార్మికులు సమన్వయంతో పనిచేసి యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో దేవయ్య, అసిస్టెంట్ కంప్ట్రోలర్ పురుషోత్తం, వివిధ హోదాల అధికారులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది, కార్మికులతో పాటు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం 10వ వార్షికోత్సవాన్ని రాజేంద్రనగర్ యూనివర్శిటీ నుంచి యూట్యూబ్ ద్వారా లైవ్‌లో వీక్షించారు.


సంబరాల్లో పాల్గొన్న పొలాస పరిశోధన స్థానం అధికారులు, శాస్త్రవేత్తలు

గల్లంతైన మత్స్యకార్మికుడు మృతి
- వాగు సమీపంలో మృతదేహం లభ్యం

గంభీరావుపేట, సెప్టెంబరు 3: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలం మానేరు సమీపాన లచ్చపేట వాగువద్ద గల్లంతైన మత్స్యకార్మికుడు మృతి చెందాడు. వాగు ప్రవాహం తగ్గడంతో మంగళవారం అతడి మృతదేహం లభ్యమైంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చపేటకు చెందిన శివరాములు అనే మత్స్య కార్మికుడు ఆదివారం ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలం మానేరు సమీపాన లచ్చపేట వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వెళ్లారు. వాగు ఒడ్డున శివరాములు దుస్తులు, చెప్పులు కనిపించడంతో గల్లంతయినట్టు భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా వాగు పరివాహక ప్రాంతాల్లో గాలించినా శివరాములు ఆచూకీ లభించలేదు. మంగళవారం వరద ప్రవాహం తగ్గడంతో లచ్చపేట శివారులో వాగు ప్రాంతంలో శివరాములు మృతదేహం లభించింది.

దుబాయ్‌లో క్షమాభిక్ష ప్రక్రియ షురూ
- అక్రమంగా ఉంటున్న వలస కార్మికులకు ఊరట

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 3: దుబాయ్‌లో మళ్లీ క్షమాభిక్ష ప్రక్రియ మొదలైంది. దుబాయ్ ప్రభుత్వం ఐదేళ్ల తరువాత అమ్నెస్టీ ప్రకటించడంతో అక్రమంగా ఉంటున్న వలస కార్మికులకు ఊరట లభించింది. దీంతో ఐదేళ్లుగా దుబాయ్‌లో వీసా గడువు ముగిసి అక్కడే ఉంటున్న కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ క్షమాభిక్ష సెప్టెంబరు 1న ప్రారంభమైనా అక్టోబరు 31తో ముగియనుంది. దుబాయ్‌లో చట్ట విరుద్ధంగా తెలంగాణప్రాంతానికి చెందిన దాదాపు 40 వేల మంది వలస కార్మికులు ఉంటారని అంచనా. దుబాయ్ ప్రభుత్వం అమ్నేస్టీ ప్రకటించడంతో వలస కార్మికులు తిరిగి స్వగ్రామాలకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వేలాది మంది విజిట్ వీసాపై వెళ్లి అక్కడే ఉంటూ వివిధ ఉపాధి పనులు చేసుకుంటున్నా వలస కార్మికులు తిరిగి వచ్చేందుకు ఇండియన్ ఎంబసీ వద్ద క్యూ కడుతున్నట్లు తెలిసింది. దుబాయ్‌లో వీసా గడువు ముగిసి అక్రమంగా ఉంటున్న వలస కార్మికులు టికెట్, అవుట్ పాస్‌పోర్టు కోసం సొంతంగా ఖర్చులు భరించాల్సి ఉంటుంది. ఈ ఖర్చులతో కలిపి దరఖాస్తు చేసుకుంటే దుబాయ్ నుంచి తిరిగి వచ్చేందుకు అవుట్ పాస్ అనుమతి లభిస్తుంది. దుబాయ్‌లోని వివిధ క్యాంపులలో అక్రమంగా ఉంటున్న వలస కార్మికులకు క్షమాభిక్ష ద్వారా తిరిగి వచ్చేందుకు సదవకాశం లభించింది.

యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 3: కరీంనగర్‌లోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన మసీదు మహేష్(40) సోమవారం అర్ధరాత్రి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న మహేష్ 15 రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఏ పనిచేయలేకపోతున్నాడని, మనస్థాపంతోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి సోదరుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జ్వరంతో యువకుడి మృతి

సారంగాపూర్, సెప్టెంబరు3: మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన చెంది రాజ్ కుమార్(30) అనే యువకుడు జ్వరంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పెంబట్ల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ పెంబట్ల, కోనాపూర్ సహకార సంఘం కార్యాలయంలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్నాడు. 15 రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నాడు. చికిత్స తీసుకున్నా తగ్గక పోవడంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించారు. పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ రాజ్‌కుమార్ మృతి చెందాడు. మృతుడికి కుమారుడు, భార్య ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారు.


రాజ్ కుమార్(ఫైల్)

వరద నీటిపై ప్రజలను అప్రమత్తం చేయాలి

● శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

పెద్దపల్లి, సెప్టెంబర్ 3 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వస్తున్న వరద నీటిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మంత్రి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్‌తో కలిసి సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటిని, గోదావరిలోకి వదిలిపెడుతున్న నీటిని ఆయన పరిశీలించారు. వరద పరిస్థితిని ఆయన నీటి పారుదల శాఖాధికారులతో తెలుసుకున్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా కలెక్టర్లు కోయ శ్రీహర్ష, కుమార్ దీపక్‌కు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గత ఏడాది ఒకేసారి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడంతో జిల్లాలోని గోదావరిఖని, మంథని పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని, అలాంటి పరిస్థితులు పునరావృతంగా కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంచిర్యాల, చెన్నూర్ ప్రాంతంలోని గోదావరి తీర ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలన్నారు. విపత్తులు సంభవిస్తే సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని రామగుండం సీపీ శ్రీనివాస్‌కు సూచించారు.


వరద పరిస్థితిపై అధికారులతో చర్చిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

12లోగా ఎంఫార్మసీ పరీక్ష ఫీజు చెల్లించాలి

గణేశ్‌నగర్, సెప్టెంబరు 3: ఎస్‌యూ పరిధిలోని ఎం.ఫార్మసీ రెండో, నాలుగో సెమిస్టర్ విద్యార్థులు, బి.ఫార్మసీ 2, 4, 6వ సెమిస్టర్ (రెగ్యులర్, సప్లిమెంటరీ) విద్యార్థులు ఈనెల 12లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుంతో 18వ తేదీ వరకు చెల్లించడానికి గడువు ఉందని తెలిపారు. పరీక్షలను సెప్టెంబరు లేదా అక్టోబరు నెలలో నిర్వహించనున్నారు.

ప్రాజెక్టులకు కొనసాగుతున్న ప్రవాహం

జగిత్యాల, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి మంగళవారం వరద పోటెత్తుతోంది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 2,20,473 క్యూసెక్కుల నీరు వస్తుంటే..41 గేట్లు పైకి ఎత్తి దిగువకు 2,20,473 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మరో 17 వేల క్యూసెక్కులు వరద కాలువకు, 4 వేల క్యూసెక్కులు కాక తీయ కాలువకు, 4 వేల క్యూసెక్కులు ఎస్కేప్ గేట్ల ద్వారా విద్యుత్తు తయారీకి విడు దల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 70.140 టీఎంసీల నీరు ఉంది.

ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద..

పెద్దపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి పెద్దఎత్తున వరద నీరు వస్తున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీటితో పాటు క్యాచ్‌మెంట్ ఏరియాలో కురిసిన వరద నీరంతా ప్రాజెక్టులోకి వస్తున్నది. మంగళవారం సాయంత్రం వరకు 4,72,354 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఇందులో ఎస్సారెస్పీ నుంచి 2,59,928 క్యూసెక్కులు, క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి 2,12,426 క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి. దిగువకు 4,72,064 క్యూసెక్కుల నీటిని 32 గేట్ల ద్వారా గోదావరిలోకి వదిలిపెడుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 14.248 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. మిడ్ మానేరుకు ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా నీటిని విడుదల చేయడంతో ఇక్కడి నుంచి ఎత్తిపోతలను సోమవారం ఉదయం నుంచే నిలిపి వేశారు.

మిడ్ మానేరుకు వరద

బోయినపల్లి : శ్రీ రాజరాజేశ్వర (మిడ్ మానేరు) ప్రాజెక్టులోకి ఎగువ భాగాన కురిసిన వర్షంతో మానేరు, మూల వాగు ఎస్సారెస్పీ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి 17,680 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ఇందులో మానేరు, మూలవాగు ద్వారా 4080, ఎస్సారెస్పీ నుంచి 13,100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరు తోంది. అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 6,400 క్యూసెక్కుల నీటి ని తరలి స్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318 మీటర్ల గాను ప్రస్తుతం 315.27 ఉండగా, నీటి నిల్వ సామర్థ్యం 27. 54 టీఎంసీలకు గాను ప్రస్తుతం 21.52. టీఎంసీల మేరకు ఉంది. నేటి నుండి ఉదయం నుండి ఎల్ఎండి ప్రాజెక్టుకు 10 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేయనున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.


కోటిలింగాల వద్ద గోదావరిని పరిశీలిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

ఎల్ఎండీలోకి తగ్గుతున్న వరద

తిమ్మాపూర్: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయంలోనికి మోయతుమ్మెద వాగు నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరింది. అయితే మంగళవారం వర్షం తగ్గుముఖం పట్టడంతో ఎగువ నుంచి మోయతుమ్మెద వాగు నుంచి వస్తున్న వరద తగ్గింది. జలాశయంలోనికి వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గింది. ఎల్ఎండీ పూర్తి స్థాయి నీటి మట్టం 24.034 టిఎంసిలు కాగా ప్రస్తుతం 16.263 టిఎంసిలకు చేరుకుంది. మోయతుమ్మెద వాగు నుంచి 5,805 క్యూసెక్కులు, ఎగువ ఎల్ఎండి నుంచి 769క్యూసెక్కులు మొత్తం 6,574 క్యూసెక్కుల నీరు ఎల్ఎండీలోకి రాగా రాత్రి వరకు 2,708కి పడిపోయింది. అవుట్ ఫ్లో 277 క్యూసెక్కులు ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

ధర్మపురి వద్ద ఉధృతంగా గోదావరి

ధర్మపురి : ధర్మపురి వద్ద గోదావరి వరద మంగళవారం సాయంత్రం ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ధర్మపురి చుట్టు పక్కల గ్రామాలకు చెందిన నదీ తీరాన గల ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గోదావరి నీటి మట్టం క్షణక్షణం పెరిగి వేగంగా ప్రవాహం కొనసాగింది. భక్తులను లోతు ప్రదేశాలకు వెళ్లి స్నానాలు చేయకుండా ఆలయ సిబ్బంది అప్రమత్తం చేశారు. అలాగే నదీ తీరాన గల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తహసీల్దార్ కృష్ణ చైతన్య, సీఐ రాంనర్సింహారెడ్డి పరిశీలిస్తున్నారు.


ఎల్ఎండీ జలాశయం

కోటిలింగాల వద్ద కొనసాగుతున్న వరద

వెల్గటూర్: ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కోటిలింగాల వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎస్పీ అశోక్ కుమార్ కోటిలింగాల వద్ద గోదావరి వరద తీవ్రతను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయా లని అధికారులను ఆదేశించారు. కోటిలింగాల, చెగ్యాం వద్ద గోదావరి పరి వాహక ప్రాంతాలలో పర్యటించి, ప్రజలు, మత్స్యకారులు పశువుల కాపర్లు గోదావరిలోకి వెళ్లవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై ఉమా సాగర్ పాల్గొన్నారు.

13న కొండగట్టు తలనీలాల టెండర్లు

● మూడవ సారి నిర్వహణకు ఏర్పాట్లు
● హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో టెండర్లు


కొండగట్టు అంజన్న ఆలయం

మల్యాల, సెప్టెంబరు 3: కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధిలో భక్తులు సమర్పించే తలనీలాల పోగు చేసుకునేందుకు గాను దేవస్థానం అధికారులు మరో సారి టెండర్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే రెండు సార్లు టెండర్లు నిర్వహించగా తగిన వేలం రాకపోవడంతో వాయిదా వేసిన అధికారులు మూడవ సారి ఈ నెల 13న నిర్వహించనున్నారు. ఈ ఆగస్టు నుంచి వచ్చే ఏడాది జూలై నెలాఖరు కాలపరిమితికి గాను హైదరాబాద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో ఈ-టెండర్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం జరుగనుంది. మొదటి సారి టెండర్ ఫిబ్రవరి 7న నిర్వహించిన వేలంలో రూ.కోటి 62లక్షల 1116 హెచ్చు పాట రాగా ఈ సారి అక్కడి నుంచే వేలం ప్రారంభించనున్నట్లు ఈవో రామకృష్ణరావు తెలిపారు. మరిన్ని వివరాలకు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించవచ్చునని అన్నారు.

ఘనంగా గోపాల కాల్వలు

ధర్మపురి, సెప్టెంబరు 3: శ్రావణ మాసం ముగింపు సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో గోపాల కాల్వలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏటా నిర్వహించే విధంగా ఉదయం స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి, రామ లింగేశ్వర స్వామి వారలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఉగ్ర నారసింహుని ఆలయంలో రాజ రాజేశ్వరి భజనా మండలి సభ్యులు, ఆర్యవైశ్యులు, భక్తులు భజనా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌శర్మ, వేద మంత్రాల మధ్య అందంగా పూలతో అలంకరణ చేసిన స్వామి వారలకు అభిషేకం, విశేష పూజలు జరిపారు. మధ్యాహ్నం ఆర్యవైశ్యులు, భక్తులు గోదావరి నది వరకు ఊరేగింపు జరిపారు.

జమ్మికుంటలో గంజాయి పట్టివేత

● ఐదుగురు యువకులపై కేసు

జమ్మికుంట రూరల్ ,సెప్టంబర్ 3: పట్టణంలోని గణేష్‌నగర్‌లో అనుమానస్పదంగా తిరుగతున్న యువకుల వద్ద నుంచి 700 గ్రాముల గంజాయిని మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గణేష్‌నగర్‌లో నలుగురు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా యువకులను గమనించారు. అనుమానాస్పదంగా ఉండటంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బావండ్ల పల్లి అఖీల్,వస్తం కూమార్, చాందల్యా కిషోర్, వి విష్ణువర్ధన్‌తో పాటు గంజాయి విక్రయించిన బిజిగిరి షరీఫ్‌కు చెందిన ఎండి అక్రమ్‌పై కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

● పెళ్లైన 15 రోజులకే మృత్యు ఒడికి
● విషాదంలో కుటుంబం

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 3: పెళ్లైన 15 రోజులకే ఓ యువకుడు మృతిచెందడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భర్తతో కలిసి నూరేళ్ల జీవితాన్ని ఎంతో సంతోషంగా గడపాలనుకున్న ఆ ఇల్లాలి కలలు కల్లలయ్యాయి. మండలంలోని గుమ్లాపూర్ గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన నవీన్ (26) మృత్యువాత పడ్డాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నవీన్ ఉపాధి నిమిత్తం సింగపూర్ వెళ్లి గత నెలలో తిరిగి వచ్చాడు. నవీన్‌కు గత నెల 18 చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగింది. కటకం నవీన్, ఎలిశెట్టి భూమేశ్వర్, పార్థసారధి ముగ్గురు స్నేహితులు ద్విచక్ర వాహనంపై మాచాపూర్ మీదిగా కోరుట్ల పట్టణానికి వస్తున్నారు. గుమ్లాపూర్ గ్రామ శివారులో వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని గుమ్లాపూర్ గ్రామం వైపు వెలుతున్న ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటనలో నవీన్ భూమేశ్వర్ తీవ్ర గాయాల పాలయ్యారు. పార్థసారధికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికు లు వెంటనే 108 ద్వారా క్షతగాత్రులను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నవీన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భూమేశ్వర్‌కు ప్రథమ చికిత్సను అందించి మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై తమకు ఇప్పటి వరకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని రాత్రి 8 గంటల వరకు కూడా పోలీసులు పరిశీలించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.


నవీన్ (ఫైల్)

జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ నిలపాలి
- రైల్వే మంత్రికి బండి సంజయ్ లేఖ
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

జమ్మికుంట, సెప్టెంబర్ 3: జమ్మికుంట రైల్వేస్టేషన్లో గత 30సంవత్సరాలుగా ఆగుతున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ ఎత్తి వేసిన విషయంపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రికి లేఖ రాశారు. గత నెల 6వ తేదీన 'ఆంధ్రజ్యోతి' జిల్లా అనుబంధంలో కథనం ప్రచురితమైంది. స్పందించిన కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాన్ని ప్రస్తావించారు. జమ్మికుంట వ్యాపార కేంద్రమని, ఎంతో మంది వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజలు దక్షిణ్‌లో రాకపోకలు సాగిస్తారన్నారు.

తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, సెప్టెంబరు 3: గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి వరద వల్ల ప్రజలు ఆందోళన చెందరాదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి గోదావరి నది వరదను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈఈ నారాయణరెడ్డితో మాట్లాడి వరద పరిస్థితి గురించి తెలుసుకున్నారు. తాత్కాలిక నిర్మాణాలు, పాత భవనాలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆయన కోరారు. వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేయాలని ఆయన సూచించారు. తోడుగా కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పీ ప్రాజెక్టు నుంచి విడుదల చేసి నీరు వల్ల గోదావరి నీటి మట్టం పెరుగుతుందన్నారు. దీంతో నదీ తీరాన గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువుల కాపర్లు, రైతులు, కూలీలు, మత్స్యకార్మికులు నది వైపు వెళ్లరాదని ఆయన సూచించారు.

వరదను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

ముంపు గ్రామాలలో ఎస్పీ పర్యటన

వెల్గటూర్ : శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాలలో డీఎస్పీ రఘుచందర్‌తో కలిసి ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం పర్యటించారు. కోటిలింగాల వద్ద గోదావరిని పరిశీలించారు. ముక్కట్రావ్‌పేట గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించారు. చెగ్యాంలో ప్రభుత్వ పాఠశాలలో నివాసం ఉంటున్న నిర్వాసితులతో మాట్లాడారు. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడంతో అందులో నివాసం ఉంటున్న వారు సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో కూడా వర్షాలు ఉన్న దృష్ట్యా అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నపుడు వాహనాలతో దాటే సాహసం చేయవద్దని కోరారు. ఏదైనా ఆపద సంభవిస్తే అత్యవసర సమయంలో 100 నంబరుకు డయల్ చేయాలని కోరారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై ఉమా సాగర్ పాల్గొన్నారు.



కమ్మునూర్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరినది



ముక్కట్రావ్‌పేట వద్ద గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

పునరావాసాలకు ప్రజల తరలింపు

బీర్‌పూర్: గోదావరి నదిలోనికి భారీగా శ్రీరామ్ ప్రాజెక్టు నీరు చేరడంతో కమ్మునూర్ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం భారీగా పెరిగింది. మంగళవారం ఉదయం గోదావరి నది ఉగ్ర రూపం దాల్చి బ్రిడ్జి అంచులను ఆనుకొని ప్రవహించింది. దీంతో తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లచ్చాలు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్‌లు గోదావరినది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలు ఎవరు గోదావరి వైపు వెళ్లకుండా చుశారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన జువ్వాడి



గురుకుల పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 3 : మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మంగళవారం గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన డబుల్ కాట్ బెడ్స్, డెస్కులు, ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఈయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు పన్నాల మాధవరెడ్డి, అన్నం అనిల్, శీలం వేణు, ఆకుల లింగారెడ్డి, ప్రిన్సిపాల్ మాధవీలత ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులతో లబ్ధిదారులు

కోరుట్ల, సెప్టెంబరు 3 : నిరుపేదల వైద్య సేవలకు సీఎంఆర్ఎఫ్ పని చేస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని జువ్వాడి భవనలో 10 మంది లబ్ధిదారులకు రూ. 4.52 లక్షల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ అంజిరెడ్డి, వైస్ చైర్మెన్ వెంకటేష్, కౌన్సిలర్ల్ ఎంబేరి నాగభూషణం, సింగిల్ విండో చైర్మెన్ భూమ్‌రెడ్డి, నాయకులు అన్నం అనిల్ కుమార్, పుప్పాల ప్రభాకర్, వసీం, మ్యాకల నర్సయ్య, ముత్యాల గంగాధర్, శ్రీరాంల అమరేందర్, తిరుమల గంగాధర్ పాల్గొన్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ

కోరుట్ల, సెప్టెంబరు 3 : పట్టణంలోని బాలికల పాఠశాలలో మంగళవారం కోరుట్ల లయన్స్ క్లబ్ సభ్యులు విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే బాలికలకు లయన్స్ క్లబ్ సభ్యులైన గుంటుక సురేష్ బాబు-లక్ష్మి దంపతుల కుమారుడు డాక్టర్ గుంటుక లహరీష్ పుట్టిన రోజు పురస్కరించుకోని సైకిల్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, మహిళ క్లబ్ సభ్యులు కుందారపు మహేందర్, పోతని శ్రీలత, శ్రీగద్దె నరేందర్, కొమ్ముల జలపతి రెడ్డి, మంచాల రోజారమణి, పోతని ప్రవీణ్ కుమార్, అడెపు కమల, మధు, అన్నం అనిల్, ఎంఈవో నరేశం, ప్రదానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు పాల్గొన్నారు.

కొండగట్టులో భక్తుల సందడి

మల్యాల, సెప్టెంబరు 3: కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణమాసం ముగియడంతో కాస్త భక్తుల రాక తగ్గుముఖం పట్టగా భక్తులు ఆలయంలో అభిషేకాలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 3 : గంజాయిని తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం కోరుట్ల వైపు నుంచి జగిత్యాల వైపు కారులో మంచిర్యాల జిల్లాకు చెందిన నవ్వాడి శివ శంకరప్రసాద్, ముల్కాల అనిల్, ఇందనపెల్లి రాజ్ కుమార్, బోర్లకుంట ప్రేమకుమార్, కొండ్రగర్ల గోవర్ధన్ గంజాయిని కారులో తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పట్టణ ఎస్ఐ మన్మధరావు మాటువేసి నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 49 గ్రాముల గంజాయితో పాటు నాలుగు మొబైల్‌లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. వీరికి గంజాయి అమ్మిన రమేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పూజా సామగ్రి అమ్ముకొనేందుకు బహిరంగ వేలం

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 3 : మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని గండి హనుమాన్ దేవాలయం ఆవరణంలో పూజ సామాగ్రి అమ్ముకొనుటకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి విక్రమ్‌గౌడ్ తెలిపారు. బహిరంగ వేలం సంబంధించిన వివరాలను మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. అక్టోబర్ 1 నుంచి 2025 సెప్టెంబరు 30 వరకు దేవాలయం ఆవరణంలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డూ, పులిహోర వంటి వస్తువులు అమ్ముకొనుటకు హక్కు కల్పించుటకు ఈనెల 6న బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 6న మధ్యాహ్నం 1 గంటలలోపు రూ. 20వేలను డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనలన్నారు.

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

మెట్‌పల్లి,సెప్టెంబర్ 3(ఇబ్రహీంపట్నం): తీవ్ర వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు, సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన పట్టణంలోని 17, 20 వార్డులలో ఆయన పర్యటించారు. పెద్ద చెరువు మత్తడి నుండి వస్తున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. డివైడర్‌లో నాటిన మొక్కల కటింగ్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనాలు చేశారు. జాతీయ రహదారి వెంబడి ఉన్న మురికి కాలువలను పరిశీలించి గుత్తే దారు వదిలేసిన నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, సానిటరి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, విష్ణు, ముజిబ్ పాల్గొన్నారు.



మురికి కాలువను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మెట్‌పల్లి రూరల్ : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ఆసపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గ్రామాల్లో ప్రతి నిత్యం శానిటేషన్ పనులు చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విట్టాంపేటలోని అమ్మఆదర్శకు ఎంపికైనా ప్రభుత్వ పాఠశాల పనులు, వెల్లుల్ల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని ఓపీ రిజిస్టర్, మందులు పరిశీలించి పేషెంట్‌లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అంజిత్‌రెడ్డిని అభినందించారు. విట్టాంపేటలోని పాఠశాలలో చేపట్టిన అమ్మఆదర్శ పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని, గ్రామాల్లో తప్ప కుండా శానిటేషన్ పనులను నిరంతరం చేపట్టాలన్నారు. ఈయన వెంటా మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, నారాయణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

మహిళను వేధించిన వ్యక్తిపై కేసు

మల్యాల, సెప్టెంబరు 3: మండలంలోని రాంపూర్‌కు చెందిన ఓ వివాహిత మహిళను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి ఫోన్‌లో వేధించడంతో సోమవారం బాధిత మహిళ పిర్యాదు చేయగా హరీశ్ అనే వ్యక్తిపై కేసు చేశామన్నారు.

● **వృద్ధురాలి అదృశ్యం**

మండలంలోని రామన్నపేటకు చెందిన పుల్లల వెంకటమ్మ అనే వృద్ధురాలు మంగళవారం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగిరాలేదని కుటుంబసభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. పలు చోట్ల వెదికిన ఆచూకి లభించలేదని చేపిన ఫిర్యాదుతో వృద్ధురాలు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు

● **సెల్‌ఫోన్ అప్పగింత**

మండలంలోని అవునూరి లచ్చయ్య అనే వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ ద్వారా పట్టుకొని అప్పగించారు. గత మే నెల 11న లచ్చయ్య సెల్‌ఫోన్ పోగోట్టుకోగా మల్యాల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఎస్సై నరేశ్‌కుమార్, పోలీసులు ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ద్వారా దర్యాప్తు జరిపారు. సెల్‌ఫోన్‌ను బుధవారం బాధితునికి అప్పగించారు.

ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా సునీల్

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 3: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) జిల్లా కన్వీనర్‌గా కోరుట్ల నగర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మాడవేణి సునీల్‌ను రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి నియమించారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1 వరకు నల్లగొండ పట్టణంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిన సునీల్ ఏబీవీపీలో కోరుట్ల నగర కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం జిల్లా కన్వీనర్‌గా నియమితులైనట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర శాఖకు సునీల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్‌ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

దేశ సేవ కోసం యువత ముందుకు రావాలి

పదవీ విరమణ పొందిన ఆర్మీ ఉద్యోగికి ఘన స్వాగతం



జవానును సన్మానిస్తున్న మిత్రులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3: దేశ సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని, వారికి ఎటువంటి సహకారలైన అందించేందుకు ముందుంటామని అక్షయ స్వచ్చంద సేవ సంస్థ, మిత్ర బృందం సభ్యులు తెలిపారు. ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన ఆర్.శ్రీనివాస్ 18 ఏళ్లుగా సైన్యంలో పని చేస్తూ ఆగస్టు 31న పదవీ విరమణ పొంది గ్రామానికి రావడంతో బాల్య మిత్రులు, అక్షయ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇందిరా గాంధీ విగ్రహం నుంచి స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద శ్రీనివాస్‌ను పూల మాలలు, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, బాల్య మిత్రులు రమేష్, రామకృష్ణరెడ్డి, అలిశెట్టి మోహన్, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మెట్‌పల్లి, సెప్టెంబర్ 3 (ఇబ్రహీంపట్నం): పర్యావరణ పరిరక్షణ అందరు బాధ్యతగా తీసుకోని ముందుకు సాగాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు అన్నారు. ఆర్యవైశ్య సంఘం మెట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాల కరపత్రం జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి దంపతులు అవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వాసవి గార్డెన్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుతామని తెలిపారు. కొన్ని ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను ప్రతిస్టిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్మీ రవి, దొంతుల లక్ష్మీనారయణ, నవీన్, కిరణ్, చాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు

కోరుట్ల, సెప్టెంబరు 3 : ప్రశాంత వాతవరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో గణపతి మండపాల నిర్వహకుల సమావేశం కోరుట్ల సీఐ సురేష్ బాబు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు శ్రీకాంత్, నవీన్, శ్యాంరాజు, శ్వేతలతో కలిసి నిర్వహించంగా మెట్‌పల్లి డిఎస్పీ ఉమామహేశ్వర్‌రావు పాల్గొన్ని మాట్లాడారు. మండపాల వద్ద మైక్ డిజే సౌండ్ నిర్వహించరాదన్నారు. నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనుమతి లేని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించి నవరాత్రులు నిర్వహించాలన్నారు. గణపతి నిర్వహకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుంటలు, వాగులను పరిరక్షించండి

కోరుట్ల, సెప్టెంబరు 3 : చెరువు, కుంట, వాగు పరివాహక ప్రాంతా లను పరిరక్షించి గంగపుత్రులను ఆదుకోవాలని పట్టణ డెవలప్మెంట్ ఫోరం సభ్యులు డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డీవో కార్యాలయ అధి కారికి వినతి పత్రం అందించారు. పట్టణ ప్రజలకు దాహర్తిని తీర్చే మంచి నీటి సరస్సుగా పేరొందిన తాళ్ల చెరువును చిన్నాభిన్నం చేశారని 60 ఎకరాల చెరువును 25 ఎకరాలకు తెచ్చి గంగపుత్రుల జీవనోపాధి లేకుండా చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల రాష్ట్ర జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, ఫోరం సభ్యులు చెన్న విశ్వ నాథం, భూమేశ్వర్, యెన్నం రాధ, షాహెద్ మహ్మద్ షేక్, గంగపుత్ర సంఘ నాయకులు ఇట్యాల రాజేందర్, గంగనర్సయ్య పాల్గొన్నారు.



ఆర్డీవో అధికారికి వినతి పత్రం అందిస్తున్న డెవలప్మెంట్ ఫోరం సభ్యులు

అక్రమ కట్టడాలపై విచారణ చేపట్టిన అధికారులు

కోరుట్ల రూరల్ : మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో మంగళవారం ఆర్ఐ రాజేందర్‌రావు విచారణ చేపట్టాడు. గ్రామంలో చిలుక చెరువు కట్ట ప్రాంతంలో నిర్మాణం చేసిన తూం కింది ప్రాంతంలోని స్థలంలో గ్రామానికి చెందిన కొందరు బెస్మెంట్, మరొకరు మోరంతో చదును చేయడంతో చెరువు నుంచి భయటకు వచ్చే ప్రవాహం ఇండ్లలోకి చెరుకోని ప్రమాదానికి గురువుతుందని గ్రామ కార్యదర్శి సరిత మంగళవారం తహసిల్దార్ కిషన్ దృష్టికి తీసుకపోయంది. దీంతో తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ రాజేందర్‌రావు విచారణ చెపట్టారు. సంబదింత స్థలం వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. నిర్మాణం చేసిన వారు వెంటనే తొలగించాలని సూచించారు. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. కార్యదర్శి సరితలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

పోషణ్ మహా సంబరాలు

కథలాపూర్, సెప్టెంబరు 3 : మండలంలోని తక్కళ్లపల్లిలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ మహా సంబరాలు నిర్వహించారు. ప్రీ స్కూల్ విధానంపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు కథలపై ఆసక్తిని పెంచే అహాభావాలతో వాయిస్ మాడ్యూలేషన్ వినిపించారు. ఆసక్తికర బొమ్మలు, పుస్తకాలను చూపుతూ చిన్నారులకు పూర్వ విద్యకు సన్నద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మైమదీబేగం, అంగన్‌వాడీ టీచర్లు రాణిలక్ష్మీ, పద్మాంలి, రాణి, రజిత ఆయాలు అంజలి, శ్రీలత, వరుణ, లహరి ఉన్నారు.

వేదవిద్య సామ్రాట్ సత్యాచారికి సన్మానం

గొల్లపల్లి, సెప్టెంబరు 3 : మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జ్యోతిష్కుడు, వేద పాఠశాల ప్రధానాచార్యుడు తిప్పర్తి సత్యాచార్యులును దమ్మన్న పేట గ్రామానికి చెందిన పలువురు మంగళవారం ఘనంగా సన్మానించారు. కాల్వ శ్రీరాం పూర్ మండల కేంద్రంలోని వేద పాఠశాలలో ప్రధానా చార్యుడిగా విధులు నిర్వహిస్తూ జ్యోతిష్యం, నేర్పిస్తూ ఎంతో మంది విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దేం దుకు చేస్తున్న కృషికి గాను ఏపీ బుక్ ఆఫ్ రికార్డు తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వేదవిద్య సామ్రాట్ బిరుదును ప్రకటించింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, నాయకులు జానారెడ్డి, రమేష్, రాజేందర్, తిరుపతి పాల్గొన్నారు.

యోగా పోటీల్లో ప్రతిభ

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 3 : జిల్లా స్థాయి యోగా పోటీల్లో మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలతో ప్రతిభను చాటారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన యోగ పోటీలకు గ్రామంలోని విద్యార్థులు శిరీష, రూప, ప్రదీప్, శ్రీలత, సుమలత, అమనిలు గోల్డ్, రవీందర్ అండర్-16లో సిల్వర్ మెడల్స్‌లను సాధించినట్లు ప్రయోగ్ ఇల్లు వ్యవస్థాపకుడు మరిపెల్లీ ప్రవీణ్ తెలిపారు. మెడల్స్ సాధించిన వారిని రాష్ట్రా స్థాయికి ఎంపిక చేసినట్లు జిల్లా యోగ అసోసియేషన్ మనోజ్ తెలిపారు. మెడల్స్ సాధించిన వారిని నాయకులు, గ్రామస్థులు అభినందించారు.

వర్షానికి దెబ్బతిన్న ఇళ్లు

గొల్లపల్లి, సెప్టెంబరు 3 : మూడు రోజులుగా కురుస్తున్న కుండ పోత వర్షానికి మండలంలోని రెండు గ్రామాల్లో రెండు ఇళ్లు పాక్షికంగా కూలిపోయి నిరాశ్రయులయ్యారు. మండలంలోని తిర్మలాపూర్ (పీడీ), గొల్లపల్లి గ్రామాల్లో వర్షం ధాటికి రెండు ఇళ్లు పాక్షికంగా దెబ్బతి న్నాయి. దెబ్బతిన్న ఇళ్లను తహసీల్దార్ జమీర్, ఆర్ఐ జీవన్ పరిశీలించారు.

వర్షాలకు కూలిన ఇల్లు

భీమారం, సెప్టెంబరు 3: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని రాగోజీపేట గ్రామానికి చెందిన రాణవేణి నర్సు ఇల్లు పూర్తిగా కూలిపోయింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవా లని పలువురు కోరుతున్నారు. మండలంలో శిథిలమైన భవనాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించాలని పలువురు కోరుతున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

భీమారం, సెప్టెంబరు 3: భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన సబ్బవేని కొమురయ్యకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో మంజూరైన రూ.20 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చుక్క తిరుపతి, బర్కం నరేష్, ఆకునూరి చిన్నరాజం, అడువాల మల్లేశం, వన్నెల మల్లేశం, కోటగిరి రాజేశంగౌడ్, అడువా ల రాజం పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా చంద్రశేఖర్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3: ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా సాంబారి చంద్రశేఖర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇబ్రహీంపట్నం ఎంపీవోగా పని చేసిన చంద్రశేఖర్‌కు ఎంపీడీవోగా ప్రమోషన్ రాగ ఇక్కడే ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. చంద్రశేఖర్‌ను మండల పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరద కాలువకు పూలాభిషేకం

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 3 : శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వరద కాలువకు నీటిని విడుదల చేసినందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని రాజేశ్వర్‌రావు పేట గ్రామ శివారులోని వరుద కాలువకు పూలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలా ధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి నాయకులు జెట్టి లింగం, ఆకుల లింగారెడ్డి, పన్నాల మాధవ్‌రెడ్డి, రాహుల్, శంకర్, రామానుంజన్ రెడ్డి, మల్లిఖార్జున్, శంకర్ పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

కోరుట్ల, సెప్టెంబరు 3 : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో యూనివర్సల్ అర్గానిక్, ఆయుర్వేదిక్ ఆధ్వర్యంలో గర్భిణులు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వాతావరణ పరిస్థితుల వల్ల వ్యాపిస్తున్న మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు రక్తకణాల తగ్గుదల కారణాలకు తీసుకోవా లసిన జాగ్రత్తలను వివరించి గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సల్ అర్గానిక్ ఆయుర్వేదిక్ సభ్యులు పడకంటి జగన్, అల్లే అనంద్, సత్యనారాయణ, రాజేందర్, ప్రదీప్, గంగాధర్, గంగామణి, రజిత, చెన్న నరహరి పాల్గొన్నారు.

రైతులు వివరాలు అందించాలి

మల్యాల, సెప్టెంబరు 3: రేషన్‌కార్డు లేకుండా రుణమాఫీ పొందని రైతులు తమ వివరాలు ఇప్పటి వరకు అందించని వారంత బుధవారం అందించాలని మండల వ్యవసాయ అధికారి కె.చంద్రదీపక్ కోరారు. రైతులు తమ ఆధార్ కార్డు, కుటుంబసభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్, ధృవీకరణ పత్రాలతో నేడు మల్యాలలోని రైతు వేదికలో, ఆయా గ్రామాల ఏఈవోలకు అందించాలన్నారు. రుణం తీసుకున్న రైతు లేదా కుటుంబ సభ్యులు వచ్చి వివరాలు ఇవ్వాలని సూచించారు

షీం టీంపై అవగాహన

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 3 : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని టీఆర్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు ని ర్వహించారు. ఈసందర్భంగా షీ టీం ఎస్సై వాలీబేగ్ మాట్లాడుతూ షీం టీం మహిళల రక్షణకు ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన ర్యాగింగ్‌చేసిన కఠినచర్యలు ఉంటాయని తెలిపారు. పాఠశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా మహిళలను వేధిస్తే షీటీం పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో షీటీ మహిళ కానిస్టేబుళ్లు సౌజన్య, పూజిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.